
సాక్షి
పశ్చిమగోదావరి
ఆదివారం । 15 । జనవరి । 2023



విశేష అలంకరణ

పాలకొల్లు సెంట్రల్: పంచారామక్షేత్రం పాలకొల్లు క్షీరారామలింగేశ్వరస్వామి ఆలయంలో స్వామివారిని పది కిలోల వట్టి వేర్లతో విశేషంగా అలంకరించారు.



వరాల వెంకన్నకు పూజలు

అత్తిలి: మండలంలోని ఈడూరులోని వరాల వెంకన్న ఆలయంలో శనివారం విశేష పూజలు జరిగాయి. అధిక సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు.

కనుమ ఉత్సవానికి సిద్ధం



ద్వారకాతిరుమల: ద్వారకాతిరుమల చిన వెంకన్న కనుమ ఉత్సవానికి సర్వం సిద్ధమైంది. సోమవారం దొరసానిపాడు గ్రామంలోని కనుమ మండపంలో ఉత్సవాన్ని వైభవంగా నిర్వహించేందుకు ఆలయ అధికారులు ఏర్పాట్లు చేశారు.

అందరికీ అందుబాటులో ఇసుక... పారదర్శక విధానంలో ప్రభుత్వం నిర్దేశించిన ధరకే నాణ్యమైన ఇసుక...


శ్రీ వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి

పశ్చిమ గోదావరి జిల్లాలో నియోజకవర్గాల వారీగా రీజనబుల్ రవాణా ఛార్జీలతో కలిపి టన్నుకు ప్రభుత్వం నిర్దేశించిన ఇసుక ధరల వివరాలు ప్రక్కన ప్రకటిస్తున్నాం. జిల్లాలో ఇంతకన్నా ఎక్కువ ధరకు ఎవరైనా మీమీ నియోజకవర్గాల్లో అమ్మితే SEB ఫోన్ నెంబర్ - 08816-221458 కు ఫిర్యాదు చేయండి.. ఎవరైనా ఇంతకన్నా ఎక్కువ ధరకు అమ్మితే 2 లక్షల వరకు జరిమానా, 2 ఏళ్ల జైలు శిక్ష. రెండూ విధిస్తారు. అన్ని రీచ్‌ల వద్ద ఇసుక గరిష్ట అమ్మకపు ధర టన్నుకు రూ. 475/- మాత్రమే...

నియోజకవర్గం పేరు	టన్ను ఇసుక ధర	నియోజకవర్గం పేరు	టన్ను ఇసుక ధర
ఆచంట	రూ. 605/-	ఉండి	రూ. 885/-
పాలకొల్లు	రూ. 580/-	తణుకు	రూ. 885/-
నరసాపురం	రూ. 845/-	తాడేపల్లిగూడెం	రూ. 930/-
భీమవరం	రూ. 865/-		

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, గనులు మరియు భూగర్భ శాఖ

★ రాష్ట్రవ్యాప్తంగా ఇసుక మరింత తక్కువ ధరకు అందేలా అన్ని ఓపెన్ రీచ్‌లు అందుబాటులోకి వచ్చాయి..
★ ఇసుక బ్లాక్ మార్కెటింగ్, ట్రాన్స్ పోర్టర్ల సిండికేట్ లకు చెక్ పెడుతూ ఆన్ లైన్‌లో, ఆఫ్ లైన్ తో పాటు గ్రామ/వార్డు సచివాలయాల ద్వారా ఇసుక బుకింగ్ మరియు డోర్ డెలివరీ సదుపాయం..
★ www.andhrasand.com ద్వారా ఇసుక ఆన్‌లైన్ లో బుక్ చేసుకునే సదుపాయం కల్పించిన JPVL సంస్థ..
★ అందరికీ అందుబాటు ధరలో నాణ్యమైన ఇసుక పారదర్శకంగా అందించడమే ప్రభుత్వ లక్ష్యం..

ఫిర్యాదుల కోసం టోల్‌ఫ్రీ నెంబర్ 14500
వినియోగదారుల కోసం హెల్ప్ లైన్ నెంబర్ 97000 09944

శ్రీ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, విద్యుత్, అటవీ పర్యావరణం, సైన్స్ & టెక్నాలజీ, గనులు, భూగర్భ వనరుల శాఖామాత్యులు

న్యూస్‌రీల్

శ్రీవారి సేవలో తెలంగాణ హైకోర్టు జడ్జి



జస్టిస్ సుధీర్‌కుమార్‌కు మెమెంటో అందిస్తున్న ఈఓ త్రినాథరావు

ద్వారకాతిరుమల: ద్వారకాతిరుమల చినవెంకన్న ఆలయాన్ని తెలంగాణ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎం.సుధీర్‌కుమార్ శనివారం సందర్శించారు. కుటుంబసమేతంగా ఆలయానికి విచ్చేసిన ఆయనకు ముందుగా దేవస్థానం అధికారులు, అర్చకులు మర్యాదపూర్వకంగా స్వాగతం పలికారు. ఆయన స్వామి, అమ్మవార్లను దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు, పండితులు ఆయనకు శ్రీవారి శేష వస్త్రాన్ని కప్పి, వేద ఆశీర్వచనాన్ని పలకగా ఈఓ వేంద్ర త్రినాథరావు స్వామివారి మెమెంటో, ప్రసాదాలను అందజేశారు.

నేత్రపర్వం.. గోదా కల్యాణం



కల్యాణ తంతు జరిపిస్తున్న అర్చకులు

ద్వారకాతిరుమల: ద్వారకాతిరుమల చినవెంకన్న క్షేత్రంలో గోదా, రంగనాథుల కల్యాణ వేడుకను శనివారం శ్రీవారి నిత్య కల్యాణ మండపంలో నేత్రపర్వంగా నిర్వహించారు. కల్యాణ వేదికపై రజత సింహాసనాలను ఏర్పాటుచేసి శ్రీవారు, అమ్మవార్లతో పాటు గోదాదేవి ఉత్సవమూర్తులను ఉంచి ప్రత్యేక పుష్పాలంకారాలు చేశారు. అర్చకులు కల్యాణ తంతును ప్రారంభించి, సుముహూర్త సమయంలో మేళతాళాలు, మంగళ వాయిద్యాల నడుమ నూతన వధూవరుల శిరస్సులపై జీలకర్ర, బెల్లం ధరింపజేశారు. మాంగల్యధారణ, తలంబ్రాలు వేడుకను ఘనంగా నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు.

పందేలకు సై



సాక్షి, భీమవరం/కాళ్ల: సంక్రాంతి సందర్భంగా ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లావ్యాప్తంగా కోడి పందేలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. పశ్చిమగోదావరిలోని భీమవరం, ఉండి, పాలకొల్లు, నరసాపురం, తణుకు, తాడేపల్లిగూడెం, ఆచంట నియోజకవర్గాలు, ఏలూరు జిల్లాలోని భీమడోలు, గుండుగొలను, జంగారెడ్డిగూడెం, కొయ్యలగూడెం, మెట్ట తదితర ప్రాంతాల్లో కోడిపందేల జోరు కనిపించింది. రాష్ట్రేతర ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో రావడంతో బరులు కిటకిటలాడాయి. కొన్ని చోట్ల ప్రత్యేకంగా మహిళలకు గ్యాలరీలు, ఎల్ఈడీ టీవీలు, ఫ్లడ్‌లైట్లు ఏర్పాటుచేశారు. బరుల వద్ద కార్లు, మోటార్‌సైకిళ్ల బారులు తీరాయి.

బుల్లెట్ బహుమతి



బుల్లెట్‌పై కలిదిండి శ్రీనివాస్

ఆకివీడు: కోడిపందేల్లో తొమ్మిది పందేల్లో ఐదు గెలిచిన వ్యక్తికి బుల్లెట్ బహుమతిని దుంపగడపలో ఏర్పాటుచేసిన బరి వద్ద నిర్వాహకులు అందజేశారు. సుమారు రూ.2.20 లక్షల విలువైన బుల్లెట్‌ను కలిదిండి శ్రీనివాస్ గెలుపొందారు. కనుమూరి ఆనందవర్మ చేతులమీదుగా ఆయన బహుమతి అందుకున్నారు.

సంక్రాంతులు

భోగి మంటల సందళ్లు.. ముంగిళ్లలో రంగవల్లులు.. డూడూబసవన్నల విన్యాసాలు.. బొమ్మల కొలువుల అందాలు.. పిండివంటల ఘుమఘుమలు.. భోగిపండ్ల ముచ్చట్లు.. అంతటా వెల్లివిరిసిన సం'క్రాంతులు'.. తెలుగు సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచిన పెద్ద పండగ సంబరాలు అంబరాన్నంటాయి. ఊరూవాడా.. చిన్నాపెద్దా.. తెలుగుదనం ఉట్టిపడేలా సంక్రాంతి వేడుకలను ఆనందోత్సాహాలతో చేసుకుంటున్నారు. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లావ్యాప్తంగా అనుబంధాల మాలికగా సంక్రాంతి వేడుకలు జరుగుతున్నాయి.

–సాక్షి నెట్‌వర్క్





దెందులూరు మండలం కొవ్వలి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన సంక్రాంతి సంబరాల్లో ఎడ్లబండిపై సందడి

దెందులూరు సెంటర్‌లో భోగిమంటల సంబరాలు

సంప్రదాయాలను తెలిపేలా సంబరాలు



ముగ్గుల పోటీల్లో విజేతలకు బహుమతి అందిస్తున్న మంత్రి కారుమూరి, ఎస్పీ రవిప్రకాష్

తణుకు అర్బన్: తెలుగు సంస్కృతి, సంప్రదాయాల ప్రాధాన్యతను తెలియజేసేలా సంక్రాంతి సంబరాలు నిర్వహిస్తున్నట్టు రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు అన్నారు. మంత్రి కారుమూరి ఆధ్వర్యంలో శనివారం తణుకు జెడ్పీ బాయ్స్ హైస్కూల్ క్రీడాప్రాంగణంలో సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించారు. రంగవల్లుల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు. ఎస్పీ యు.రవిప్రకాష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

సంక్రాంతి వెలుగులు నింపాలి



భీమవరంలో సంక్రాంతి సంబరాల్లో ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్

సాక్షి, భీమవరం: సంక్రాంతి పెద్ద పండగ అందరి జీవితాల్లో వెలుగులు నింపాలని భీమవరం ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ ఆకాంక్షించారు. పట్టణంలోని ఎమ్మెల్యే నివాసం వద్ద సంక్రాంతి సంబరాలను శనివారం ఆయన ప్రారంభించారు. వేకువజామున కుటుంబసభ్యులతో కలిసి భోగి మంటలు వెలిగించారు. ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన మురళి కోలాటం, గంగిరెద్దుల విన్యాసాలు ఆకట్టుకున్నాయి. నియోజకవర్గ ప్రజలంతా సుఖసౌఖ్యాలు, ఆనందోత్సాహాలతో పండగ చేసుకోవాలంటూ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.

రూ.25 కోట్లతో రోడ్ల నిర్మాణం

ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ

తాడేపల్లిగూడెం అర్బన్: పట్టణంలో ప్రాధాన్యతాక్రమంలో రూ.25 కోట్లతో రోడ్లు, డ్రెయిన్ల నిర్మాణాలు చేపట్టామని ఉప ముఖ్యమంత్రి, దేవదాయశాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ అన్నారు. శనివారం 32వ వార్డు కొండయ్య చెరువు ప్రాంతంలో ఇటీవల రూ.40 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డును ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంకాంత్రి పర్వదినాల్లో భోగి రోజున రోడ్డును ప్రారంభించడం



రోడ్డును ప్రారంభిస్తున్న మంత్రి కొట్టు

ఆనందంగా ఉందన్నారు. ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. పట్టణంలో భూగర్భ డ్రెయినేజీని వినియోగంలోకి తీసుకువచ్చేందుకు ఎస్‌టీపీ నిర్మాణం త్వరలో పూర్తవుతుందన్నారు. గడపగడపకు కార్యక్రమంలో గుర్తించిన మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకున్నామన్నారు. ప్రజలంతా వైఎస్సార్ సీపీ పక్షాన ఉన్నారని, దీంతో తమకు రాజకీయ మనగడ లేదని టీడీపీ, జనసేన నాయకులు అయోమయంలో పడ్డారని విమర్శించారు. రానున్న ఎన్నికల్లో 175 స్థానాల్లోనూ వైఎస్సార్ సీపీని గెలిపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. మున్సిపల్ కమిషనర్ బి.బాలస్వామి, మున్సిపల్ ఇంజినీర్ మురళీకృష్ణ, నాయకులు శీలి వెంకటేశ్వరరావు, లంకా మోహన్‌బాబు పాల్గొన్నారు.

రైతులకు అండగా ప్రభుత్వం

మంత్రి కారుమూరి నాగేశ్వరరావు

అత్తిలి: రైతులకు గిట్టుబాటు ధర కల్పించడంతోపాటు అన్నిరకాలుగా ప్రభుత్వం అండగా నిలుస్తోందని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు అన్నారు. మండలంలోని ఈడూరు గ్రామంలో రూ.21.80 లక్షలతో నిర్మించిన రైతు భరోసా కేంద్రాన్ని శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి కారుమూరి మాట్లాడుతూ రైతులకు మేలు చేసేలా సీఎం జగన్ వ్యవసాయ రంగంలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకువచ్చారన్నారు. విత్తనం నుంచి ఎరువులు, పురుగుమందులు, యాంత్రీకరణ పనిముట్లు, సాగుకు సంబంధించిన సూచనలు, సలహాలు వంటి సేవలన్నీ రైతు భరోసా కేంద్రాల ద్వారా అందిస్తున్నామన్నారు. అన్నదాతలకు మేలు చేసేలా నూతన ధాన్యం కొనుగోలు విధానాన్ని అమలులోకి తీసుకువచ్చామన్నారు. మధ్యవర్తుల ప్రమేయం లేకుండా ఆర్బీకేల నుంచి ధాన్యాన్ని



ఈడూరులో రైతు భరోసా కేంద్రాన్ని ప్రారంభిస్తున్న మంత్రి కారుమూరి

నేరుగా మిల్లులకు పంపడంతో రైతులకు లాభం చేకూరిందన్నారు. అలాగే ధాన్యం సొమ్ములు వారం, పది రోజుల్లో రైతుల ఖాతాలకు జమ చేస్తున్నామన్నారు. ఈ విధానాన్ని ప్రతిపక్షం తట్టుకోలేకపోతోందని, రైతులకు మేలు జరగడం వాళ్లకు ఇష్టం లేదని విమర్శించారు. అలాగే రానున్న రబీ పంట కొనుగోలుకు మరింత మెరుగైన ధాన్యం కొనుగోలు ప్రక్రియను సిద్ధం చేయడానికి సీఎం ప్రణాళిక రూపొందిస్తున్నారన్నారు. అనంతరం రైతు భరోసా కేంద్రంలో ఎరువుల విక్రయాన్ని మంత్రి ప్రారంభించారు. గ్రామంలో చెత్త సేకరణకు సంబంధించి ప్రతి కుటుంబానికి రెండు చెత్తబుట్టలను పంపిణీ చేశారు. సంక్రాంతి సంబరాల్లో భాగంగా బాలికలకు నిర్వహించిన ముగ్గుల పోటీల్లో విజేతలకు బహుమతులు అందించారు. ఏఎంసీ చైర్మన్ బుద్దరాతి భరణీ ప్రసాద్, ఎంపీపీ మక్కా సూర్యనారాయణ, జెడ్పీటీసీ సభ్యురాలు అడ్డాల జానకి, సర్పంచ్ మంతెన సీతారామలింగరాజు, వైస్ ఎంపీపీ సుంకర నాగేశ్వరరావు, వైఎస్సార్‌సీపీ గ్రామపార్టీ అధ్యక్షుడు దారాబత్తుల రామాంజనేయులు, నాయకులు శింగంశెట్టి శ్రీనివాస్, అడ్డాల వెంకటరత్నంబాబు తదితరులు పాల్గొన్నారు.





























దేగాపురంలో ముగిసిన కబడ్డీ పోటీలు


పురుషుల విభాగంలో ప్రథమస్థానం పొందిన పశ్చిమగోదావరి జట్టు

భీమవరం అర్బన్: క్రీడలలో గెలుపోటములు సహజమేనని, ప్రతి ఒక్కరూ క్రీడాస్ఫూర్తితో భవిష్యత్తులో ముందుకెళ్లాలని ఎంపీపీ పేరిచర్ల విజయనరసింహరాజు, ఏఎంసీ మాజీ చైర్మన్ తిరుమాని ఏడుకొండలు అన్నారు. భీమవరం మండలంలోని యనమదుర్రు గ్రామ పంచాయతీలో దేగాపురం గ్రామంలో మూడు రోజుల పాటు జరిగిన రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలు శనివారంతో ముగిశాయి. ఈ సందర్భంగా ఎంపీపీ, ఏఎంసీ మాజీ చైర్మన్ మాట్లాడుతూ ఓటమి అనేది గెలుపునకు పునాది అని, గత ఓటమిలో జరిగిన తప్పొప్పులను బేరీజు వేసుకుని విజయానికి బాటలు వేసుకోవాలన్నారు. అలాగే స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగావకాశాలు మెండుగా ఉన్నాయని విద్యార్థులు చదువుతోపాటుగా క్రీడలపై మొగ్గు చూపాలన్నారు. ఎంతోమంది గ్రామీణ స్థాయి క్రీడాకారులు రాష్ట్ర, దేశ, అంతర్జాతీయ స్థాయిలో రాణిస్తూ పేరు ప్రఖ్యాతలు తీసుకువస్తున్నారు. ప్రస్తుత సమజంతో చాలామంది తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటున్నారని దాన్ని దూరం చేయాలంటే ప్రతి ఒక్కరూ రోజుకి ఒక గంట పాటు క్రీడలు సాధన చేయాలన్నారు. అనంతరం మహిళల విభాగంలో ప్రథమ స్థానంలో విశాఖపట్టణం, ద్వితీయ స్థానంలో చిత్తూరు, తృతీయ స్థానంలో విజయనగరం జిల్లాల జట్లు నిలిచాయి. అలాగే పురుషుల విభాగంలో ప్రథమ స్థానంలో పశ్చిమగోదావరి, ద్వితీయ స్థానంలో అనకాపల్లి, తృతీయ స్థానంలో కృష్ణా జిల్లా జట్లు నిలిచాయి. తొలి మూడు స్థానాల్లో నిలిచిన విజేత జట్లకు వరుసగా రూ.50 వేలు, 30 వేలు, రూ.20 వేలు నగదు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో నిర్వాహక కమిటీ సభ్యులు తోట భోగయ్య, తిరుమాని ధనంజయరాజు, కొప్పర్తి సత్యనారాయణ, పెనుమాల నరసింహస్వామి తదితరులు పాల్గొన్నారు.

నెట్‌బాల్‌లో జిల్లా బాలికల జట్టుకు రజతం

సాక్షి, భీమవరం : నెల్లూరు జిల్లా ఆత్మకూరులో జరిగిన 66వ రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్ అండర్–19 నెట్‌బాల్ పోటీలలో పశ్చిమగోదావరి జిల్లా బాలికల జట్టు రజిత పతకం గెలుచుకుందని జిల్లా అండర్–19 స్కూల్ గేమ్స్ సెక్రటరీ జయరాజ్ శనివారం చెప్పారు. ఈ పోటీల్లో భీమవరం బ్రౌనింగ్ కళాశాల విద్యార్థినులు జె.వాసంతి, పి.శాంభవి , సీహెచ్ ప్రతిమ, ఎం.లిల్లీ ప్రియా, కె.తేజేశ్వరి, డాక్టర్ సీఎస్ఎన్ కళాశాలకు చెందిన కె.భారతి, షేక్ షీమా, జి.శిరీష, పి.రామ శిరీష, డాక్టర్ అంబేడ్కర్ గురుకులం కళాశాలకు చెందిన ఎ.రంజిత, రాయకుదురు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన వి.దేవి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించారన్నారు. వీరికి జిల్లా నెట్‌బాల్ కోచ్ పి.సాయిదావుద్, ఎస్.విజయలక్ష్మికుమార్, జి.విజయ్ కుమార్, పల్లవి కోచ్ మేనేజర్లుగా వ్యవహరించి క్రీడాకారులు విజయానికి కృషి చేశారని జయరాజ్ చెప్పారు. బ్రౌనింగ్ కళాశాలకు చెందిన జె.వాసంతి, సీఎస్ఎన్ కళాశాలకు చెందిన కె.భారతి, షేక్ షీమా, బాలుర విభాగంలో బ్రౌనింగ్ కళాశాల విద్యార్థి ఆర్.సంజయ్ జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు వివరించారు. అనంతరం విజేతలను బ్రౌనింగ్ కళాశాల అధినేత మేడిద జాన్సన్, ప్రిన్సిపాల్ రంప ఎలిషా, సీఎస్ఎన్ కళాశాల సెక్రటరీ చీడే సత్యనారాయణ, ప్రిన్సిపాల్ ఎండీ సలీంఖాన్, జయరాజ్ అభినందించారు.

రుస్తుంబాదలో కబడ్డీ పోటీలు ప్రారంభం

నరసాపురం రూరల్: నరసాపురం రుస్తుంబాదలో జాతీయస్థాయి పురుషుల, మహిళల కబడ్డీ పోటీలు శనివారం రాత్రి ఘనంగా ప్రారంభమయ్యాయి. పోటీలను నరసాపురం సబ్ కలెక్టర్ ఎం.సూర్యతేజ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ నరసాపురంలో జాతీయ స్థాయిలో పోటీలను నిర్వహించడం అభినందనీయమన్నారు. చదువుతోపాటు క్రీడలనూ ఆడేలా తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రోత్సహించాలన్నారు. టోర్నమెంట్ నిర్వాహకుడు మాజీ మంత్రి కొత్తపల్లి సుబ్బారాయుడు, మాజీ ఎమ్మెల్యే కొత్తపల్లి జానకీరామ్ మాట్లాడుతూ భవిష్యత్తులో ఈ టోర్నమెంట్‌ను మరింత విజయవంతంగా నిర్వహించడానికి ప్రయత్నం చేస్తున్నామన్నారు. మొత్తం 5 రోజులపాటు జరిగే ఈ టోర్నమెంటులో 12 రాష్ట్రాల మహిళల జట్లు, 14 రాష్ట్రాల పురుషుల జట్లు తలపడుతున్నాయని, విజేత జట్లకు రూ.5 లక్షల ప్రైజ్‌మనీ అందివ్వనున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కబడ్డీ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి యలమంచిలి శ్రీకాంత్, జిల్లా అధ్యక్షుడు మూర్తి, డాక్టర్ చినమిల్లి సత్యనారాయణ, నెక్కంటి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.











క్లుప్తంగా

పేదలకు దుప్పట్ల పంపిణీ



అత్తిలి మండలం ఆరవల్లిలో పేదలకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

అత్తిలి: ఆరవల్లి గ్రామంలో పేదలకు దుప్పట్లు పంపిణీ చేసారు. వెలగల సోమిరెడ్డి, కనకమ్మ జ్ఞాపకార్థం వారి కుమారుడు, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి, ఉపసర్పంచ్ వెలగల అమ్మిరెడ్డి అంబికాదేవి దంపతుల ఆర్థిక సహకారంతో వృద్ధులు, పేదలకు దుప్పట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వెలగల సుస్మిత తదితరులు పాల్గొన్నారు.

ఇద్దరిపై కేసు నమోదు

తాడేపల్లిగూడెం రూరల్: పాత గొడవలను పురస్కరించుకుని ఒక వ్యక్తిని కొట్టి గాయపర్చిన ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు రూరల్ హెడ్ కానిస్టేబుల్ ఎల్.వెంకటేశ్వరరావు తెలిపారు. శనివారం ఆయన తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని మారంపల్లి గ్రామానికి చెందిన యడ్లపల్లి కృష్ణకు, జగన్నాథపురం గ్రామానికి చెందిన పాకా రాంబాబు, జ్యేష్ఠ శివకుమార్‌లకు మధ్య పాత గొడవలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో సంక్రాంతిని పురస్కరించుకుని కోడిపందేలు చూస్తున్న యడ్లపల్లి కృష్ణను పాకా రాంబాబు, జ్యేష్ఠ శివకుమార్‌లు కొట్టడంతో తీవ్ర గాయాలయ్యాయి. దీంతో స్థానికులు కృష్ణను 108 వాహనంలో ఆస్పత్రికి తరలించారు. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు రూరల్ హెచ్‌సీ వెంకటేశ్వరరావు తెలిపారు.

ప్రత్యేకతల సమాహారం సంక్రాంతి సంబరం

రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి కారుమూరి



తణుకులో ముగ్గుల పోటీలను తిలకిస్తున్న మంత్రి కారుమూరి

తణుకు అర్బన్: హిందూ సంప్రదాయాల ప్రాధాన్యతను అందరికీ తెలియజేయాలనే ఉద్దేశ్యంతోనే సంక్రాంతి సంబరాలను నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు అన్నారు. మంత్రి కారుమూరి ఆధ్వర్యంలో శనివారం తణుకు జెడ్పీ బాయ్స్ హైస్కూలు క్రీడా ప్రాంగణంలో సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి కారుమూరి మాట్లాడుతూ నియోజకవర్గం నుంచి అధికసంఖ్యలో తరలివచ్చిన మహిళలు వేసిన రంగవల్లులు అద్భుతంగా ఉన్నాయని అన్నారు. ముఖ్యంగా రంగవల్లులను ప్రభుత్వ పథకాల పేరుతో కూడా తీర్చిదిద్దడం శుభపరిణామమన్నారు.

అలరించిన సంబరాలు..

సంక్రాంతి సంబరాల్లో భాగంగా నిర్వహించిన వేడుకల్లో పద్మజ నృత్య కళాక్షేత్రం ఆధ్వర్యంలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు, కూచిపూడి, రింగ్ డ్యాన్స్‌లు అలరించాయి. ముగ్గుల పోటీలకు సంబంధించి 400లకు పైగా మహిళలు పాల్గొనగా న్యాయనిర్ణేతలుగా వావిలాల సరళాదేవి, లిటిల్ ప్యారడైజ్ ప్రిన్సిపాల్ పద్మజ, బలిజేపల్లి శైలజ వ్యవహరించారు. మొదటి బహుమతిగా ఫ్రిజ్, రెండో బహుమతిగా వాషింగ్ మిషన్, 10 మందికి కన్సలేషన్ బహుమతిగా సీలింగ్ ఫ్యాన్‌లు, పాల్గొన్న వారందరికీ శారీ, గోడ గడియారంలను మంత్రి కారుమూరి, ఎస్పీ రవిప్రకాష్‌ల చేతులమీదుగా అందచేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ చిట్టూరి శ్రీవెంకట సుబ్బారావు, వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు మంగెన సూర్య, వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ మహిళాధ్యక్షురాలు మెహర్ అన్సారీ, పట్టణ మహిళాధ్యక్షురాలు నూకల కనకదుర్గ, అత్తిలి మండల మహిళాధ్యక్షురాలు కాకర్ల విశాలాక్షి, ఇరగవరం మండల మహిళాధ్యక్షురాలు మెట్ల కిరణ్మయి, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు పొట్ల సురేష్, తణుకు మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు జంగం ఆనంద్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

చీరల పంపిణీ

తాడేపల్లిగూడెం (టీఓసీ): భోగి సందర్భంగా శనివారం పాతూరు 12వ వార్డులో పాతూరు యూత్ ఆధ్వర్యంలో దాట్ల జగన్నాథరాజు చేతుల మీదుగా పేదలకు చీరలు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సుంకర ధనబాబు, నీలం సురేష్, ఆశోక్, అనిల్, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

తాడేపల్లిగూడెం (టీఓసీ): పట్టణంలో సెంట్ ఆన్స్ స్కూల్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం శనివారం జరిగింది. కళాశాలలో 1998 నుంచి 2015 బ్యాచ్‌లకు సంబంధించిన పూర్వ విద్యార్థులు ఈ సమ్మేళనంలో పాల్గొన్నారు. అప్పటి అధ్యాపకులను ఘనంగా సన్మానించారు. తమ స్కూల్‌లో జ్ఞాపకాలను నెమరవేసుకున్నారు. ఈ సందర్భంగా అద్దంకి విజయకుమార్ మాట్లాడుతూ పూర్వ విద్యార్థుల దాతృత్వం వలన విద్యాసంస్థలు అభివృద్ధి చెందుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో డైరక్టర్ కుమార్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధికి దాతల తోడ్పాటు అభినందనీయం

మంత్రి కారుమూరి



అత్తిలి మండలం కంచుమర్రులో బస్‌స్టేషన్‌ను ప్రారంభిస్తున్న మంత్రి కారుమూరి

అత్తిలి: గ్రామాభివృద్ధికి దాతలు అందిస్తున్న తోడ్పాటు అభినందనీయమని రాష్ట్ర పౌరసరఫరాలశాఖా మంత్రి కారుమూరి వెంకటనాగేశ్వరరావు చెప్పారు. అత్తిలి మండలం కంచుమర్రు గ్రామంలో పెన్మెత్స నారాయణరాజు, అప్పలనర్సమ్మ జ్ఞాపకార్థం వారి కుమార్తె మంతెన రాధాలక్ష్మి, రామచంద్రరాజు దంపతులు, వారి కుమారులు ఎం సుధీర్, ఎం సునీల్‌లు రూ.10 లక్షలతో నూతనంగా నిర్మించిన బస్‌స్టేషన్‌ను శనివారం మంత్రి ప్రారంభించారు. ఈసందర్భంగా మంత్రి కారుమూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రయాణికుల సౌకర్యార్థం దాతలు ముందుకువచ్చి బస్‌స్టేషన్ నిర్మించి, వినియోగంలోకి తీసుకురావడం ఆనందంగా ఉందన్నారు. ఈసందర్భంగా బస్‌స్టేషన్ నిర్మాణ దాతలైన మంతెన రాధాలక్ష్మి, రామచంద్రరాజు కుటుంబ సభ్యలను మంత్రి అభినందించారు. ఈ కార్యక్రమంలో అత్తిలి ఏఎంసీ చైర్మన్ బుద్దరాతి భరణీ ప్రసాద్, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు పైబోయిన సత్యనారాయణ, ఎంపీపీ మక్కా సూర్యనారాయణ, జడ్పీటీసీ సభ్యురాలు అడ్డాల జానకి, ఎంపీటీసీ సభ్యుడు పురుషోత్తపు నాగశ్రీనివాస్, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి వెలగల అమ్మిరెడ్డి, నాయకులు పెన్మెత్స వీరవెంకట సత్యనారాయణరాజు, రమేష్‌రాజు, భాస్కర వెంకటపతిరాజు, యిందుకూరి విజయరంగరాజు, కృష్ణప్రసాద్‌వర్మ, ములగపాటి సూర్యనారాయణరాజు, జంపన పాండురంగరాజు, వాసుపల్లి ఏకాబు పాల్గొన్నారు.

ఘనంగా మహంకాళమ్మ జాతర ఉత్సవాలు ప్రారంభం



మహంకాళమ్మ అమ్మవారిని తీసుకువస్తున్న కొట్టు విశాల్, తదితరులు

తాడేపల్లిగూడెం అర్బన్: కొబ్బరితోటలో వేంచేసియున్న శ్రీ మహంకాళమ్మ అమ్మవారి ఉత్సవాలను భోగి పండుగ పర్వదినాన్న వైభవంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమాలను వైఎస్సార్ సీపీ యువనేత కొట్టు విశాల్ చేతుల మీదుగా నిర్వహించారు. తొలుత అమ్మవారికి కలశస్థాపనతో ప్రారంభించారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. భీమవరం మావుళ్ళమ్మ అమ్మవారి దేవస్థానం నుంచి మహంకాళమ్మ అమ్మవారికి సారె,చీరే బహుకరించారు. ఈ కార్యక్రమంలో నవోదయ ఫ్రెండ్స్ అసోసియేషన్ అధ్యక్షుడు యెగ్గిన నాగబాబు, మాజీ ఎమ్మెల్యే ఈలి వెంకటమధుసూదనరావు (నాని), పసల కనకసుందరరావు, మున్సిపల్ మాజీ చైర్మన్ ఈతకోట తాతాజీ, బివిఆర్‌కళా కేంద్రం వ్యవస్థాపకుడు బుద్దాల వెంకట రామారావు, వెలనాటి సత్తిబాబు, బోగిరెడ్డి ఆదిలక్ష్మి, యెరుబండి సతీష్, బొద్దాని శ్రీనివాస్, ఆలయ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.















క్రీడలతోనే మానసిక ఉల్లాసం సాధ్యం



కబడ్డీ పోటీల విజేతలకు నగదు బహుమతులు అందజేస్తున్న వైఎస్సార్‌సీపీ యువనేత కొట్టు విశాల్

తాడేపల్లిగూడెం రూరల్: సంక్రాంతి సందర్భంగా క్రీడలను ప్రోత్సహించడం అభినందనీయమని వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ యువనేత కొట్టు విశాల్ అన్నారు. మండలంలోని పెదతాడేపల్లి ఆలపాటి రామచంద్రరావు (శేఖర్) వ్యవసాయ క్షేత్రంలో గత రెండు రోజులుగా నిర్వహించిన జిల్లా స్థాయి కబడ్డీ పోటీల విజేతలకు శనివారం బహుమతి ప్రధానం చేశారు. ఈ సందర్భంగా కొట్టు విశాల్ మాట్లాడుతూ క్రీడలతోనే మానసిక ఉల్లాసం సాధ్యపడుతుందన్నారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకుని యువత చెడు మార్గంలో పయనించకుండా ఇటువంటి క్రీడా పోటీలు ఏర్పాటు చేసిన ఏవీఆర్ యూత్ సభ్యులను అభినందించారు. సంక్రాంతి పండుగను అంతా సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం కబడ్డీ పోటీలు ప్రథమ, ద్వితీయ స్థానాల్లో తాడేపల్లిగూడెం టీమ్, తృతీయ స్థానంలో కొణితివాడ, నాల్గవ స్థానంలో పెదతాడేపల్లి, ఐదవ స్థానంలో వీరభద్రపురం టీమ్‌లు నిలిచాయి. వీరికి వరుసగా రూ.20వేలు, 10వేలు, రూ.5వేలు, రూ.3వేలు చొప్పున నగదు ప్రోత్సాహకాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పరిమి తులసీదాస్, ఆలపాటి కాశీ, పసుమర్తి మునీంద్ర, పసుమర్తి మురళీకృష్ణ, రేలంగి సత్యనారాయణ, పోతుల సత్తిబాబు, పరిమి వేణుమాధవ్, చిట్టూరి కాశీవిశ్వనాథం, ఆలపాటి శివన్నారాయణ, భోగెళ్ళ రాంబాబు, వ్యాయామోపాధ్యాయులు కృష్ణంరాజు, పి.శేఖర్, ప్రసన్న, నాయకులు బొద్దాని శ్రీనివాస్, జగజ్జీవన్, సిర్రాపు శాంతకుమార్, మద్దుకూరి రామావతారం పాల్గొన్నారు.

వైభవంగా అయ్యప్పస్వామి ఆభరణాల ఊరేగింపు



తాడేపల్లిగూడెం పట్టణంలో అయ్యప్పస్వామి ఆభరణాలు ఊరేగిస్తున్న దృశ్యం

తాడేపల్లిగూడెం రూరల్: తాడేపల్లిగూడెం పట్టణ పరిధి పడాలలో వేంచేసియున్న శ్రీఅయ్యప్పస్వామివారి ఆభరణాల ఊరేగింపు శనివారం వైభవంగా జరిగింది. తొలుత పట్టణంలోని 5వ వార్డు తిరుపతి శ్రీనివాస్ (తిరుపతిస్వామి) నివాసం నుంచి అయ్యప్పస్వామి ఆభరణాలను శిరస్సున ధరించి కోతిబొమ్మ సెంటర్, ఆర్టీసీ బస్టాండ్, వేంకటేశ్వరస్వామి ఆలయం మీదుగా తాలూకాఫీస్ సెంటర్, ఎన్టీఆర్ చౌక్, పోలీస్ ఐలాండ్ సెంటర్, జయలక్ష్మి థియేటర్ వద్ద గల గర్నిపూడి సూరిబాబు నివాసానికి చేరుకుంది. అక్కడ అల్పాహారం అనంతరం తిరిగి ఆభరణాల ఊరేగింపు అయ్యప్పస్వామి ఆలయానికి చేరుకుంది. సాయంత్రం ఈ ఆభరణాలను స్వామివారికి అలంకరించి, తదుపరి మకర విళక్కు (మకరజ్యోతి) దర్శనాన్ని భక్తులకు కలిగించనున్నారు. ఏటా శబరిమలైలో జ్యోతి దర్శనం సమయానికి ఇక్కడ మకర విళక్కును స్వాములు దర్శించుకోవడం పరిపాటిగా వస్తోంది. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణాన్ని కర్పూర హారతులతో వెలగించారు. తదుపరి అయ్యప్ప స్వామివారిని భక్తులు దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి ప్రతినిధులు గ్రంధి సత్యనారాయణ, శానం గోవిందరావు, బందారు నాగు, అబ్బులు, కాళ్ళ అబ్బులు, భక్తులు, మహిళలు పాల్గొన్నారు.

జోరుగా కోడి పందేల నిర్వహణ



తేతలిలో కోడి పందేల బరిలో గుమిగూడిన జనం

తణుకు టౌన్: సంక్రాంతి వేడుకల సందర్భంగా తణుకు మండలంలోని పలు గ్రామాల్లో కోడి పందేల బరులు కోలాహలంగా ప్రారంభమయ్యాయి. సంక్రాంతి సంప్రదాయం సందర్భంగా పండుగ మూడు రోజుల పాటు జిల్లాలో కోడి పందేలు ఉత్సాహంగా నిర్వహిస్తారు. తణుకు మండలంలోని దువ్వ, తేతలి, మండపాక, పైడిపర్రు, వేల్పూరు గ్రామాల్లో కోడి పందేల బరులు వెలిశాయి. బరుల వద్ద కోడి పందేలు జోరుగా నిర్వహించారు. ఈ పందేలను తిలకించేందుకు తెలంగాణా, కర్ణాటక, తమిళనాడు పలు రాష్ట్రాలకు చెందిన వారు కూడా హాజరయ్యారు. కోడి పందేల వద్ద పురుషులతో పాటు మహిళలు కూడా హాజరై తిలకించారు.

ఇరగవరంలో...సంక్రాంతి వేడుకల సందర్భంగా మండలంలోని పలు గ్రామాల్లో కోడి పందేలు కోలాహలంగా ప్రారంభమయ్యాయి. తూర్పువిప్పర్రు, ఓగిడి, ఐనపర్రు, కొత్తపాడు, కావలిపురం, రేలంగి గ్రామాల్లో భారీ టెంట్లు వేసి నిర్వాహకులు పందేలు ప్రారంభించారు. ఈ పందేల్లో యువత కోడిపందేలాను తిలకించారు.

పెంటపాడులో...మండలంలో కోడిపందేలు బోగిరోజు మధ్యాహ్నం నుంచి ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా పెంటపాడు, అలంపురం, ప్రత్తిపాడు గ్రామాల్లో భారీ టెంట్‌లు వేసి నిర్వాహకులు పందేలు ప్రారంభించారు. మీనవిల్లూరు, రామచంద్రపురం గ్రామాల్లో మహిళలు కూడా కోడి పందేలను తిలకించారు.

కోడిపందేలపై దాడి

తాడేపల్లిగూడెం రూరల్: మండలంలో నాలుగు వేర్వేరు చోట్ల కోడిపందేలపై దాడి చేసి, రూ.3,580 నగదు స్వాధీనం చేసుకున్నట్లు రూరల్ పోలీసులు తెలిపారు. కొండ్రుప్రోలు, కొమ్ముగూడెం, మారంపల్లి, మోదుగగుంట గ్రామాల్లో ఈ దాడులు చేసినట్లు వివరించారు. ఈ మేరకు కేసులు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నామన్నారు.

ఏపీఎస్ ఆర్టీసీ డిపోలో సంక్రాంతి సంబరాలు



విజేతలకు బహుమతులు అందజేస్తున్న డీఎం మూర్తి

తాడేపల్లిగూడెం (టీఓసీ): పట్టణంలో ఏపీఎస్ ఆర్టీసీ డిపోలో సంక్రాంతి సంబరాలు ఆనందోత్సావాల మధ్య నిర్వహించారు. సంబరాల్లో భాగంగా ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో ముగ్గుల పోటీలు, స్కిపింగ్, రన్నింగ్, మ్యూజికల్ చైర్స్, లేమన్ విత్ స్పూన్ ఆటలు నిర్వహించారు. ఆర్టీసీ సిబ్బంది, వివిధ యూనియన్ల నాయకులు, కండెక్టర్లు, డ్రైవర్లు తదితరులు హాజరైయారు. పోటీల్లో గెలుపొందిన విజేతలకు డా. పి.మురళీకృష్ణ, డా.అవినాష్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ యేలూరి సత్యనారాయణ మూర్తి, అసిస్టెంట్ మేనేజర్ సుధారాణి, అసిస్టెంట్ ఇంజనీర్ దివ్య, సురేష్, భీమయ్య, రమణ, డీవీ కుమార్, కృష్ణ, పైడయ్యలు పాల్గొన్నారు.

సండే క్లాసిఫైడ్స్



Education

■ దివ్యాంగులకు & పేదవారికి సమర్థనం ట్రస్ట్, గుంటూరు నందు ఉచిత వసతి, కంప్యూటర్, స్పోకెన్ ఇంగ్లీష్, BPO స్కిల్స్ నందు శిక్షణ కల్పించి ఉద్యోగ అవకాశాలు కల్పించబడును. 6364867800, 9985800794 [G-5909]

Real Estate

PLOT FOR SALE

■ జంగారెడ్డి గూడెం, త్రివేణి కాలేజి & హైస్కూల్ దగ్గర్లో, ఇండ్ల మధ్య ఓపెన్ ప్లాట్లు, 612 గజాలు అమ్మబడును. ✆ 62812 83808, 81433 64567 [B-786706]

■ 355 Sq.yds East Face Road Open Plot at NGO's Colony, Near Rly. Station Kaikalur, Direct Party. No Brokers. Ph : 98488 06699 [V- 1695]

■ చింతలపూడి మండలం ప్రగడవరంలో 75 సెంట్లు భూమిలో 3 షెడ్లు దాంట్లో మేతఆడే మిషనరీతో అమ్మబడును. ఫోన్ : 99487 82842, 77804 34363 [V-1700]

■ కేవలం 7 లక్షలకే 25 సెంట్ల భూమి & 100 ఎర్ర చందనం మొక్కలతో స్పాట్ రిజి. 10 సం॥ తరువాత అధిక ఫలసాయం. మీ పిల్లల భవిష్యత్తుకు లాభదాయకమైన పెట్టుబడి. భవిష్యత్ ఆర్థిక అవసరాలకు భరోసా ఎర్రచందనం సాగు ఒక్కటే మార్గం. వాయిదా పద్ధతి కలదు ✆ 96031 84207, 96661 66407 [B-2260]

FLAT FOR SALE

■ శ్రీ సాయితేజ రెసిడెన్సీ నందు 3BHK (1550 చ॥ అ॥) తూర్పుఫేస్ ఫ్లాట్స్ ఏలూరు సత్రంపాడు పంచాయతీ ఆఫీసు ఎదురుగా గృహప్రవేశమునకు సిద్ధముగా కలవు. 48 లక్షలు మాత్రమే. ✆ 92464 11088 [B-790]

■ తణుకు, NHకు దగ్గర్లో సాయిశ్వేత హాస్పిటల్ రోడ్‌లో నల్లా సూర్యనారాయణ లేఅవుట్‌లో, నిర్మాణంలో వున్న 2 BHK సూపర్ డీలక్స్ ఫ్లాట్స్ అన్ని సౌకర్యాలతో అమ్మబడును ✆ 94921 40007, 81068 66778 [B-757]

■ కొవ్వూరు సత్యవతినగర్‌లో కుబేరా ఎన్‌క్లేవ్ నందు 3BHK ప్రీమియం ఫ్లాట్స్ N/F రెడీ టు ఆక్యుపై లిఫ్ట్, కార్ పార్కింగ్ సౌకర్యంతో అమ్మకము. సంప్ర॥ 9143945678, 9490159505. [C-781279]

■ Eluru: Manchem Apparao Nagar Beside Palagudem. 2BHK 2nd & 3rd Floor west facing (1005 Sft) and 1st, 2nd & 3rd Floor east (971 sft) facing Flats are for sale. Ph: 8340512162 [H-792775]

LAND FOR SALE

■ హైదరాబాద్‌లోని మహేశ్వరం, మన్‌సాన్‌పల్లి, నాగారం, తుమ్మలూర్, దుబ్బచర్ల, శ్రీశైలం హైవేలోని భూములు & రీసేల్ ప్లాట్లు కొనబడును. సంప్ర: ✆ 99665 21191 [B-786659]

రొయ్యల చెరువు అమ్మబడును.

■ నిడమర్రు మండలం, పెదనింద్రకొలను గ్రామంలో, అన్ని వసతులు వున్న 13.5 ఎకరాల రొయ్యల చెరువు అమ్మకం. సంప్ర: 9989999599 [P-1213269]

LEASE

■ Warehouse Available for Lease near Lanchester Road, Guntur, 16000 Sft. Space Situated on 7000 Sq. yards Land. Cont.: 8790205228. [HA-3268]

HOUSE FOR SALE

■ ఏలూరు చోదిమెళ్ళ 150 చ॥గ॥ ఈస్ట్ ఫేసింగ్ పూర్తివాస్తు, సిమెంటురోడ్లు, క్లియర్ టైటిల్‌తో Individual House Ready to Occupy. Cont: 95535 11126 [G-1024]

■ తణుకు ఇరగవరం రోడ్ కొమరవరం, దినకర స్పిన్నింగ్‌మిల్ ఎదురుగా వాసవీనగర్‌లో 100, 110, 120, 150, 202 చ॥గ॥లలో ఉన్న గృహ ప్రవేశానికి సిద్ధంగా ఉన్న ఇండివిడ్యువల్ బిల్డింగ్స్ అమ్మకం. ఫోన్ : 98855 00118, 98664 38104 [V-1701]

BUILDING CONSTRUCTION

■ మీ భవనాలను మేం నిర్మిస్తాం. పూర్తి నాణ్యతతో, అన్ని వసతులతో నిర్మిస్తాం. 2/3 బెడ్ రూం హౌస్ : రూ. 24-30 లక్షలు / 4 బెడ్ రూం డూప్లెక్స్ : రూ.30-35 లక్షలు. హర్ష ఇంజనీర్స్ & బిల్డర్స్. ఫోన్ : 98481 26426, 83281 00912 [V-1699]

Services

GOLD FINANCE

■ బంగారం బ్యాంక్సులో, ప్రైవేట్ సంస్థల్లో తనఖాలో ఉన్నవి విడిపించి కొనబడును. వేలంలో ఉన్న బంగారం విడిపించి తక్కువ గడువుతో, తనఖా ఇవ్వబడును. ✆ : 81795 84939 [R-5488]

■ బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) 100% జెన్యూన్. ✆ 76508 91999 [B-786658]

Wanted

WANTED

■ ప్రముఖ ఏలూరు Z ల్యాబ్ నందు పనిచేయుటకు శాంపిల్ కలెక్షన్ బాయ్స్ & టెక్నీషియన్స్, Q: DMLT, B.Sc MLT & M.Sc బయోకెమిస్ట్రీ సీనియర్స్ కావలెను. సంప్ర: 9133332189, 7399919919 [P-1117276]

■ Male బెడ్‌రిడెన్ పేషెంట్‌ని చూసుకొనుటకు అనుభవం కలిగిన కేర్ టేకర్స్ / కాంపౌండర్ పాస్‌పోర్ట్ కలిగినవారు సింగపూర్‌కి కావలెను. నెలకి Sal: 25K ✆ 78158 35561, 90322 56909 [B-798]

■ NRI తల్లిదండ్రులను, వృద్ధులను వారి ఇంటి వద్దనే ఉండి చూసుకొనుటకు, ఆయాలు, కేర్‌టేకర్స్ M/F హెల్పర్లు కావలెను. Salary 14-20K వసతి + భోజనం కలదు. ✆ 91608 35559, 78158 35561 [B-781]

■ ప్రముఖ సంస్థ నందు మీ ఇంటి దగ్గర ఉంటూ పార్ట్‌టైం/ఫుల్‌టైం పోస్టల్ కవర్లపై అడ్రస్‌లు వ్రాయుటకు స్త్రీ/పురుషులు కావలెను. నెలకు 10-15వేలు వరకు సంపాదన. ఫ్రీ బుక్‌లెట్ కొరకు 9059509586 [G-776041]

■ శ్రీహర్ష ఓల్డేజ్ హోమ్ YSR సర్కిల్ వద్ద, విజయవాడ, Rmp లు, నర్సులు, ఆయాలు, వంట మనిషి కావలెను. వయసు 20 నుండి 50సం. ఫోన్ : 9652423559 / 7093911010 / 9573000987. [HA-760]





గమనిక

సాక్షి తెలుగు దిన పత్రికలో రోజు ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతి స్పందించాల్సిందిగా మా పాఠకులను కోరుతున్నాము. ప్రకటన దారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.